# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 6 జూలై 2026
పేజీలు : 8

# జిల్లాలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఊరట





- త్వరలో పది యంత్రాలతో డయాలసిస్
- ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ఆసుపత్రులకు చేరుకున్న పరికరాలు
- త్వరలోనే నిత్యం 90మంది పేషంట్లకు డయాలసిస్‌కు అవకాశం
- నిరుపేదలకు వరంగా మారిన వైనం

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వైద్యరంగంలో సేవలు అందించేందుకు మరో అడుగుపడింది. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ఊరటనిచ్చింది. ఇప్పటికే కాగజ్‌నగర్ ఏరియా ఆసుపత్రి, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పది డయాలసిస్ యంత్రాలతో సేవలు అందిస్తుండగా, పెరుగుతున్న రోగుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అదనంగా మరో పది డయాలసిస్ యంత్రాలను మంజూరు చేసింది. ఈ మేరకు రెండు ఆసుపత్రులకు డయాలసిస్ యంత్రాలకు సంబంధించిన పరికరాలు వచ్చాయి. ఈ మేరకు ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం చేపట్టాల్సి ఉంది. ఈ ప్రక్రియ కూడా త్వరలోనే చేపట్టేందుకు అంతా సిద్ధం చేస్తున్నారు. వివిధ గదుల్లో ప్రత్యేక సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



# భీమారం మండలంలో అభివృద్ధి పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన

మంచిర్యాల జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని డా. జి. వివేక్ వెంకటస్వామి అ న్నారు. శనివారం భీమారం మండలంలో జాతీయ రహదారి (ఎన్‌హెచ్-63) పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రహదారులు, తాగునీరు, డ్రైనేజీతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తూ ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# రాబోయే యూనియన్ ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలి

## టిబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కె. సురేందర్ రెడ్డి



**మంచిర్యాల, 5,జూలై (ప్రజాజ్యోతి):** శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆర్కేఎన్టీ టిబీజీకేఎస్ అలాయి బాలాయి సమావేశంలో టిబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కె. సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే యూనియన్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు చురుకుగా వ్యవహరిస్తూ అన్ని కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థకు, కార్మికులకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. టిబీజీకేఎస్ హయాంలో అనేక హామీలను అమలు చేయడం జరిగిందని, ముఖ్యంగా కార్మికుల వారసత్వ ఉద్యోగాల సాధనలో కీలక పాత్ర పోషించామని తెలిపారు. దాదాపు సింగరేణిలో 18 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులకు మెడికల్ బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ఇన్వాల్యుయేషన్ శాతం పెంచి కార్మికుల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. అంతేకాకుండా కార్మికులకు కార్పొరేట్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇలా చెప్పుకుంటూ పోతే టిబీజీకేఎస్ ఆధ్వర్యంలో అనేక హక్కులు సాధించడం జరిగిందని, ప్రస్తుతం వాటి ఫలాలను సింగరేణి కార్మికులు అనుభవిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో టిబీజీకేఎస్ విజయంతో కాంగ్రెస్ పార్టీకి, ఇతర యూనియన్లకు తగిన సమాధానం చెప్పాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులకు గులాబీ జెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అవినాష్ రెడ్డి, సెంట్రల్ కమిటీ సభ్యుడు లాలా, బ్రాంచ్ నాయకులు వెంగల కుమారస్వామి, ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవేందర్, ఏరియా సోషల్ మీడియా ఇన్చార్జ్ నవీన్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్, షిఫ్ట్ సెక్రటరీ రాజు, షిఫ్ట్ ఇన్చార్జీలు రాజకుమార్, కుమార్తో పాటు నాయకులు గుండు రాజు, తలారి రవి, విద్యాసాగర్, భాస్కర్, సది, కిషోర్, వేణు, అజయ్, ప్రశాంత్, నరేష్, రాంబాబు, రాజమల్లు, ఏశ్వంత్ రెడ్డి, సత్యనారాయణ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీమారం మండలంలో అభివృద్ధి పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన



కిష్టంపేటలో నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి



**మంచిర్యాల,5, జూలై ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని డా. జి. వివేక్ వెంకటస్వామి అ న్నారు. శనివారం భీమారం మండలంలో జాతీయ రహదారి (ఎన్హెచ్-63) పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రహదారులు, తాగునీరు, డ్రైనేజీతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తూ ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలో బుర్ర స్వరూప చంద్రగౌడ్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని గృహాన్ని ప్రారంభించారు. గృహ యజమానులను అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కుమార్ దీపక్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



**జన్నారం,జూలై5(ప్రజాజ్యోతి)**మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున నల్లపోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్ల మధ్య ప్రధాన రహదారి వెంట స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న వీర్ల గుట్టపై వెలిసిన నల్ల పోచమ్మ ఆలయానికి చేరుకొని గ్రామదేవత కు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, మహేంద్ర సంఘం నాయకులు పాల్గొన్నారు

## ప్రతి రంగంలో అభివృద్ధితో ప్రజా పాలన కొనసాగిస్తున్నాము

మంత్రి గడ్డం వివేకు వెంకటస్వామి



**మంచిర్యాల, 5,జూలై ( ప్రజా జ్యోతి):**రాష్ట్రంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు అన్ని రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యే క ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకు వెంకటస్వామి అన్నారు. ఆదివారం భీమారం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. భీమారం మండలంలో మురుగు కాలువ నిర్మాణ పనులు ప్రారంభించడంతో పాటు 143 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించామని తెలిపారు. అర్హులైన వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.36 కోట్లతో 56 కిలోమీటర్ల రహదారులు, ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో రూ.63 కోట్లతో రహదారుల నిర్మాణ పనులు కొనసాగుతు న్నాయని వివరించారు. అమృత్ 2.0 పథకం కింద ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా కోసం సుమారు రూ.100 కోట్లతో పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో మధ్యాహ్న భోజనంపై కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, విద్యారంగం లో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. అనంతరం చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన తహసిల్దార్ పుప్పాల హనుమంతరావుకు ఘన సన్మానం



**మంచిర్యాల, 5,జులై (ప్రజాజ్యోతి ):** ఇటీవల పదవీ విరమణ పొందిన తహసిల్దార్, డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (సబ్ కలెక్టర్ కార్యాలయం, బెల్లంపల్లి) పుప్పాల హనుమంతరావు, జ్యోతి దంపతులను టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రెవెన్యూ శాఖలో హనుమంతరావు అందించిన సేవలు అభినందనీయమని అన్నారు. ఆయన తన సేవా కాలంలో ఉద్యోగులకు, ప్రజలకు అందించిన సేవలు ఆదర్శప్రాయమని, భవిష్యత్తులో కూడా రెవెన్యూ శాఖ ఉద్యోగులకు మార్గదర్శకంగా ఉంటూ సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ఆదిలాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు సంద అశోక్, మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షులు కందుకూరి సురేష్ బాబు, మాజీ కార్యదర్శి భూముల రామ్మోహన్, టీజీఓ జగిత్యాల అధ్యక్షులు కందుకూరి రవిబాబు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తిరుపతి, రాంకుమార్, నరేందర్, కేజియా రాణి, సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోసిన్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా ఉత్సవమూర్తుల ప్రతిష్ఠాపన





బాసర ఆలయ పునర్నిర్మాణంలో మరో ఘట్టం..
వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు
పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే..

**బాసర జులై 5, (ప్రజా జ్యోతి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆదివారం నిర్వహించిన కళాపకర్షణ పూజలు వైభవంగా జరిగాయి. శృంగేరి పీఠాధిపతులు అందజేసిన దారు ఉత్సవమూర్తులకు శృంగేరి నుంచి వచ్చిన పండితులు, ఆలయ అర్చకులు, వేద పండితులు వేదమంత్రోచ్ఛారణల నడుమ అభిషేకాలు, సంకల్పం, గణపతి పూజ, కళాపకర్షణ పూజలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవమూర్తులను ఊరేగింపుగా బాలాలయానికి తీసుకెళ్లి ప్రతిష్ఠాపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత, స్థానిక ఎమ్మెల్యేతో పాటు ఆలయ అధికారులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి ఎఫెక్ట్: మూడు నెలలకే నేలకొరిగిన ట్రాన్స్‌ఫార్మర్! వార్తకు స్పందన!

-- నాణ్యతతో కూడిన ట్రాన్స్ఫార్మర్ గద్దె పునర్నిర్మాణం



**నేరడిగొండ, జులై 05 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుమారి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దుస్థితిపై ఈనెల (జులై 01న) 'ప్రజాజ్యోతి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అదిరిపోయే స్పందన లభించింది. "మూడు నెలలు గడవకముందే నేలకొరిగిన ట్రాన్స్‌ఫార్మర్" శీర్షికన ప్రచురితమైన వార్తపై విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించారు. సదరు కాంట్రాక్టర్‌ను పిలిపించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు బేస్మెంట్ లోతును మరింతగా తవ్వి, నాణ్యమైన మెటీరియల్‌ను ఉపయోగించి ట్రాన్స్‌ఫార్మర్ గద్దెను (ప్లాట్‌ఫామ్) పటిష్టంగా పునర్నిర్మించేలా చర్యలు తీసుకున్నారు. రైతుల హర్షం 'ప్రజాజ్యోతి'కి కృతజ్ఞతలు తమ సమస్యపై తక్షణమే స్పందించి, నాణ్యమైన రీతిలో పనులు జరిగేలా చూసినందుకు కుమారి గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగేలా కథనాన్ని రాసిన 'ప్రజాజ్యోతి' పత్రికా యాజమాన్యానికి, విలేకరికి గ్రామ రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏది ఏమైనా ప్రజాజ్యోతి వార్తతో రైతులకు న్యాయం జరిగిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## బాసర ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ..



**బాసర జూలై 5 (ప్రజా జ్యోతి),** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి దేవి కొలువైన బాసర ఆలయ పునర్నిర్మాణ పనులకు ఆదివారం భూమిపూజ నిర్వహించారు. నూతన ఆలయ నిర్మాణ దాతలు సురపనేని సునంద్--పద్మప్రియ దంపతులు, ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, ఆలయ ఈవో అంజనీదేవి, శృంగేరికి చెందిన పండితులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ఉత్తర గోపురానికి ఎదురుగా ఉన్న తోరణం వద్ద శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించి పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొలకెత్తని 'తేజస్విని' సోయా విత్తనాలు: ఆందోళనలో రైతులు

--క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఏఈఓ స్రవంతి; పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ



**నేరడిగొండ జూలై 05(ప్రజాజ్యోతి):** మండలంలోని కుమారి గ్రామ పరిధిలో 'తేజస్విని' బ్రాండ్ సోయాబీన్ విత్తనాలు వేసిన పంట పొలాలు మొలకెత్తకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విత్తనాలు విత్తి పది రోజులు గడుస్తున్నా చుక్క మొలక కూడా రాకపోవడంతో ఆవేదనకు గురైన రైతులు, ఈ విషయాన్ని వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రైతుల ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన వ్యవసాయ అధికారి (ఏఈఓ) స్రవంతి, ఆదివారం రోజు కుమారి గ్రామ పరిధిలోని పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విత్తనాలు మొలకెత్తని పరిస్థితిని స్వయంగా చూసి రైతులతో మాట్లాడారు. పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం: ఏఈఓ స్రవంతి అనంతరం ఏఈఓ స్రవంతి 'ప్రజాజ్యోతి' ప్రతినిధితో మాట్లాడుతూ... తేజస్విని సోయా విత్తనాలు మొలకెత్తలేదన్న రైతుల ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించామని తెలిపారు. ఇట్టి విషయాన్ని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఇందులో గ్రామ ఉపసర్పంచ్ ఆడేపు రవి, మాజీ జెడ్పీటీసీ గడ్డం భీమ్‌రెడ్డి, సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ప్రముఖ రైతులు పెంట వెంకటరమణ, బద్దం రమణారెడ్డి, చిన్న మల్లేష్, బండారి శ్రీనివాస్, మండల్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. తమకు జరిగిన నష్టానికి పరిహారం అందించి ఆదుకోవాలని ఈ సందర్భంగా రైతులు అధికారులను కోరారు.

# మహాకార్యానికి శ్రీకారం





బాసర ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

పనులు ప్రారంభించిన ఆలయ పునర్నిర్మాణదాత పద్మ ప్రియ సునంద్ దంపతులు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**బాసర జులై ఐదు (ప్రజా జ్యోతి)** ఎన్నో రోజుల కల నెరవేరనున్న వేళ... బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం జరగడం, ఆలయ అభివృద్ధి.. ఈ పనులను ప్రారంభింపజేయించారు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ బాసర ఆలయ అధికారులు అమ్మవారి ఆలయ దర్శనం నిలిపివేసి ఈరోజు పునర్నిర్మాణ పనులు ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 354 కోట్లనిధులు ఆలయ అభివృద్ధి కేటాయించడం, గర్భగుడి నిర్మాణానికి, మండప నిర్మాణానికి హైదరాబాద్ కు చెందిన దాత పద్మప్రియ సునంద్ దంపతులు 31 కోట్ల విరాళం ఇవ్వడంతో ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడ్డాయి. దేశంలోనే సుప్రసిద్ధ బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రం ఆలయ పునర్నిర్మాణంతో మరింత అభివృద్ధి కానుంది. ఎన్నో సమస్యల నుండి బాసర అభివృద్ధి జరగాలని, ఆలయ పునర్నిర్మాణం జరగాలని భక్తులు పెద్ద మొత్తంలో కోరినా అది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హాయంలోనే సాధ్యమైందని పలువురు అంటున్నారు. 400 కోట్లతో ఆలయ అభివృద్ధి జరగడం అంటే బాసర ఇక మరింత అభివృద్ధి చెంది ఆధ్యాత్మిక క్షేత్రంగా వెలగనుందని చెప్పవచ్చు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ పునర్నిర్మాణ దాత దంపతులను శాలువాతో సత్కరించి, పనులను వారితో ప్రారంభం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు లేని విధంగా నా హాయంలో ఆలయ పునః నిర్మాణం జరగడం అదృష్టంగా భావిస్తున్నానని, ఇది గొప్ప కార్యమని, అమ్మవారి క్షేత్రం నిర్మాణం కావడం ఎంతో పుణ్యఫలమని, నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తాను శాసనసభ్యునిగా ఎన్నికైనప్పటినుండి ఆలయ అభివృద్ధిపైనే దృష్టి సారించడం జరిగిందని, పలుమార్లు శాసనసభలో మాట్లాడడం జరిగిందని, ప్రభుత్వం నిధులు ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆలయ పూజారులు, అధికారులను, శాలువాతో సత్కరించారు, మహాకార్యానికి అడుగులు పడడం పట్ల అమ్మవారి అనుగ్రహం ఉందని ఆయన తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఆలయ అభివృద్ధి జరిగితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెంది, సరస్వతి క్షేత్రం మరింత దేదీప్యమానంగా వెలుగుతుందన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ జులై 05 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామానికి చెందిన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు కుంట కిరణ్ కుమార్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన గృహంలో పూజా కార్యక్రమాలను వీక్షించి, కిరణ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను ఎల్లప్పుడూ గౌరవించుకుంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ వేడుకలో కిరణ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు, కుమారి గ్రామస్తులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులకు/కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ సోయాబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో

**6 వార్డులో ఎస్ ఐ ఆర్ ఓటర్లకు సహకారం**

ప్రత్యేక సలహా కేంద్రం ఏర్పాటు



**ఖానాపూర్ జూలై 5( ప్రజా జ్యోతి)** ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ ఓటర్ల సవరణ ఎస్ ఐ ఆర్ పాములు నింపే సహాయక సహకారాలకు కేంద్రాన్ని ఖానాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సోయా హుస్సేన్ సహకారంతో 6 వార్డులో నీ ఉర్దూ భవనంలో ఆదివారం ఏర్పాటు చేశారు దీంతో ఓటర్లకు పారాలను నింపే శ్రమతో పాటు తప్పులు జరగకుండా కొంతమంది వాలంటీర్లను ఏర్పాటు చేసి బిఎల్ఓ వరలక్ష్మి అనుపమల ఆధ్వర్యంలో ఓటర్లకు సులువైన సహాయ సహకారాలు అందిస్తున్నారు ఈ మేరకు 6 వార్డుకు చెందినఓటర్లకి తమ తమ ఫారలను తీసుకొని వాలంటరీలచే నింపించి బిఎల్ఓ బిఎల్ఎ 2ల ద్వారా సంపూర్ణంగా సరిదిద్దిన అనంతరం ఒక ఫారాన్ని కేంద్రంలో సమర్పించి మరో ఫా రాన్ని భద్రంగా బిఎల్ఓల సంతకం తీసుకొని వెళ్తున్నారు ఈ ఓటర్లు ఫారాలను నింపడం అర్థం కాక ఇబ్బందులు కలుగుతున్నారన్న దృశ్య ఆరో వార్డు కౌన్సిలర్ పట్టణ వైస్ చైర్మన్ సోయాబ్ హుస్సేన్, శరీరం పలువురు రచించారు ఈ కార్యక్రమంలో నసీర్ బి ఎల్ ఓ 2 అడ్వైజర్ తో పాటు ఆరో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

**జిల్లాలో ఇప్పటివరకు 1,44, 945 మంది రైతులకు రూ. 2 43.56 కోట్ల పెట్టుబడిసాయం**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 5, (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సాగు ప్రారంభ దశలోనే ఆర్థిక చే యూత అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న రైతు భ రోసా వానాకాలం 2026 పథ కం కింద విడుదల చేసిన పెట్టుబడి సాయాన్ని అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో నే రుగా జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ఒ క ప్రకటనలో ఆయన ఈ వివ రాలను వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు భరోసా పథకం అమలుకు సంబంధించిన తాజా గణాంకాలు, నిధుల విడుదల వివరాలను సంబంధిత ప్రజా ప్రతి నిధులకు ఎప్పటికప్పుడు అందజేయాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులకు అవసరమైన స మాచారం సకాలంలో చేరేలా జిల్లా యంత్రాంగం సమన్వ యంతో పనిచేయాలని సూ చించారు. జూలై 4, 2026 నా టికి ఆదిలాబాద్ జిల్లాలో రై తు భరోసా పథకం కింద మొ త్తం 1,44,945 మంది రైతుల ఖాతాల్లో రూ.243.56 కోట్ల పె ట్టుబడి సాయాన్ని ప్రభుత్వం జమ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ పనులు ప్రారంభించే సమయంలో రైతులకు పెట్టుబడి కొరత లేకుండా చూడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిధులను దశల వారీగా విడుదల చేస్తోందన్నారు. ఈ సాయం రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మం దులు తదితర వ్యవసాయ అవసరాలను సకాలంలో స మ కూర్చుకునేందుకు ఉప యోగపడుతుందని తెలిపా రు.నియోజకవర్గాల వారీగా విడుదలైన నిధుల వివరాలను కలెక్టర్ వెల్లడిస్తూ, ఆదిలాబాద్ నియోజకవర్గం లో 39,1 61 మంది రైతులకు రూ.66. 04 కోట్లు, బోథ్ని యోజకవర్గంలో 77,736 మంది రైతులకు రూ. 125.95 కోట్లు, ఖానా పూర్ నియోజకవర్గంలో 62,6 32 మంది రైతులకు రూ.75. 30 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపా రు. రైతు భరోసా పథకం అమ లులో పారదర్శకతకు ప్రభు త్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. నిధుల విడుదలకు సంబంధించిన వివరాలను ప్రజాప్రతి నిధులకు ఎప్పటికప్పుడు తెలి యజేస్తూ, క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు తలెత్తకుం డా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, వ్యవసాయ శాఖతో పాటు రెవెన్యూ,బ్యాం కింగ్, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా కృషి చేయాలని సూచించారు. రైతు భరోసా పథకానికి సంబంధించి ఏవైనా సందేహాలు లేదా సాంకేతిక సమస్యలు ఎదురైనట్లయితే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులను సంప్రదించి అవసరమైన స మాచారాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు.

## మాట నిలుపుకున్న ప్రభుత్వం

నియోజక వర్గం ఇంచార్జీ కంది శ్రీనివాస్ రెడ్డి

సీయం, మంత్రుల చిత్రపటా లకు కాంగ్రెస్ నాయకుల పా లాభిషేకం



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 5 (ప్రజా జ్యోతి)** తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతు భరోసా నిధులను విడుదల చేసి మాట నిల బెట్టుకుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయ ఆవరణలో పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు జరిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటాల కు పాలాభిషేకం చేశారు. సీయం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని అన్నారు. రైతులకు భరోసా నిస్తూ పెట్టుబడి సాయం అందించిందన్నారు. రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు ఎకరానికి 12వేల రూపాయల రైతు భరోసా అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దేనన్నారు. రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో జమ కావడంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో ప్రజలు భాగస్వాములు కావాలి



**ఆసిఫాబాద్, జూలై 5 ప్రజా జ్యోతి** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి అర్హత గల ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి బీఎల్ఓకు అందజేయాలని అంకుషాపూర్ గ్రామ సర్పంచ్, ఆసిఫాబాద్ మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు టేకం గంగారం కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అంకుషాపూర్ గ్రామపంచాయ తీ పరిధిలోని పోలింగ్ స్టేషన్లు 237, 238లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని, ఇప్పటికే సుమారు 70 శాతం సర్వే పూర్తైందని తెలిపారు. బీఎల్ఓలు అందజేసే ఎన్యూమరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా పూర్తి చేసి, తాజా ఫోటోను అతికించి తిరిగి బీఎల్ఓకు అందజేయాలని సూచించారు.ఓటర్ ఐడీ ఉందని, గత ఎన్నికల్లో ఓటు వేశామని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఓటరు ఫారం సమర్పించాలని కోరారు. ఫారం సమర్పించని పక్షంలో ఓటరు జాబితాలో పేరు నమోదు కాకపోవడంతో పాటు భవిష్యత్ ఎన్నికల్లో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ద్వారా డూప్లికేట్ పేర్లు, మరణించిన వారి పేర్లు తొలగించి ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తన విలువైన ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ఈ కార్యక్రమం లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు నర్సమ్మ, సుజాత, గ్రామ ఓటర్లు బండి కొమురయ్య, బండి సంధ్య, దుర్గం మహేశ్వర్ పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులు రైతుల కోసమా.. వ్యాపారుల కోసమా?

అధిక ధరలకు ఎరువుల విక్రయాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి: సీపీఎం నేత దుర్గం దినకర్



**ఆసిఫాబాద్, జూలై 5 ప్రజా జ్యోతి** జిల్లాలో ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్న ఫెర్టిలైజర్ దుకాణాలపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “జిల్లా వ్యవసాయ అధికారులు రైతుల కోసమా, వ్యాపారస్తుల కోసమా పని చేస్తున్నారు?” అని ప్రశ్నించారు. రైతుల నుంచి పదేపదే ఫిర్యాదులు వస్తున్నప్పటికీ అధికారులు కేవలం పేరుకే తనిఖీలు నిర్వహించి వెళ్లడం తప్ప, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.రైతులను దోపిడీ చేస్తున్న ఎరువుల దుకాణాలపై సమగ్ర విచారణ జరిపి, అధిక ధరలకు విక్రయాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తమ బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తిస్తూ రైతులకు అండగా నిలవాలని, రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని దుర్గం దినకర్ కోరారు.

## ఎన్‌హెచ్ఆర్‌సీ జిల్లా చైర్మన్‌పై తప్పుడు ఫిర్యాదు చేశారంటూ ఎస్పీకి వినతి

సర్పంచులు, కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్



**ఆసిఫాబాద్, జూలై 5 ప్రజా ప్రజా జ్యోతి** ఎన్‌హెచ్ఆర్‌సీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్‌పై కావాలనే తప్పుడు ఫిర్యాదు చేశారని ఆరోపిస్తూ పరండోలి, కోట, శంకర్ లోదీ, లెండిజాల, ముఖదంగూడా గ్రామాలకు చెందిన ప్రజలు ఆదివారం జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించారు. పరండోలి సర్పంచ్ పుష్పలత రాథోడ్, ముఖదం గూడా సర్పంచ్‌తో పాటు పరండోలి సర్పంచ్ భర్త చరణ్ రాథోడ్ (కానిస్టేబుల్)పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామస్తుల కథనం ప్రకారం.. పరండోలి, ముఖదంగూడా గ్రామపంచాయతీల్లో అవినీతి, నిధుల దుర్వినియోగంపై ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, విచారణను తప్పుదారి పట్టించేందుకే రాథోడ్ రమేష్‌పై బ్లాక్‌మెయిల్, డబ్బులు డిమాండ్ చేశారంటూ తప్పుడు కేసు పెట్టించారని ఆరోపించారు. 2026 ఫిబ్రవరిలో జరిగిన సేవాలాల్ జయంతి శోభాయాత్ర, అన్నదాన కార్యక్రమానికి చందాగా రూ. 3,000 ఫోన్‌పే ద్వారా చెల్లించిన మొత్తాన్ని బ్లాక్‌మెయిల్‌కు సంబంధించిన లావాదేవీగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వివరాలు కమిటీ రికార్డుల్లో ఉన్నాయని తెలిపారు.అలాగే, చరణ్ రాథోడ్ ప్రోత్సాహంతో కొందరు వ్యక్తులు కేరమేరిలోని రాథోడ్ రమేష్ ఇంటికి వెళ్లి, ఆయన ఇంట్లో లేని సమయంలో కుటుంబ సభ్యులను బెదిరించారని, పరండోలి గ్రామానికి వస్తే చంపేస్తామని హెచ్చరించారని గ్రామస్తులు ఆరోపించారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు.అదేవిధంగా పరండోలి, ముఖదంగూడా గ్రామపంచా యతీల్లో నిధుల వినియోగంపై గ్రామసభ నిర్వహించి ప్రజల సమక్షంలో సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎంపీవోను కూడా గ్రామస్తులు కోరారు.

## ప్రతి ఓటర్ కు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో సిర్పూర్ (టి) లో ఎస్ఐఆర్‌బి2026 అవగాహన సహాయ కేంద్రాన్ని ప్రారంభించిన

డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ ఎమ్మెల్సీ దండేవిటల్ శాలువాలతో ఘనంగా సన్మానించి,సత్కరించిన కాంగ్రెస్ పార్టీ స్టేట్ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ షకీల్:





**జూలై 5, సిర్పూర్ (టి) కాన్స్టెన్సీ కరస్పాండెంట్ ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో ఎస్ ఐ ఆర్ 2026 అవగాహన సహాయ కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ స్టేట్ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ షకీల్, మండల ప్రెసిడెంట్ అబ్దుల్ అఖిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోహెల్ అహ్మద్, ఎం ఏ సలీం, వివిధ నాయకులతో కలిసి ప్రారంభించిన డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్, వీరిని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించిన కాంగ్రెస్ పార్టీ స్టేట్ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ షకీల్, ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ ఎమ్మెల్సీ దండేవిటల్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ 2026 కార్యక్రమం ద్వారా మండల కేంద్రంలోని ప్రతి ఓటర్ కు అవగాహన కల్పించాలని సదుద్దేశంతో ఏర్పాటు చేసిన అవగాహన సహాయ కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. అలాగే ఓటరు జాబితాలో పేర్ల నమోదు, సవరణలు, మార్పులు అదేవిధంగా ఇతర సంబంధిత అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ సహాయ కేంద్రం ద్వారా ఓటర్లకు అవసరమైన సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్టేట్ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ షకీల్, మండల ప్రెసిడెంట్ అబ్దుల్ అఖిల్, నాయకులు సోహెల్ అహ్మద్, ఎం ఏ సలీం, కాంగ్రెస్ పార్టీ ఇతర నాయకుల తోపాటు పిఎల్ఏలు బూత్ లెవెల్ ఏజెంట్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి సర్ ఫారాలు పంపిణీ చేసిన బిఎల్ఓ



**కేరమేరి జూలై 5 ప్రజా జ్యోతి** దేవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఓ జాదవ్ ప్రకాష్ ఇంటింటికి వెళ్లి ప్రత్యేక సమగ్ర సర్వణ – సర్ ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు.ఓటర్ల జాబితాలో ఎలాంటి పేర్లు వదిలిపోకుండా ఉండేందుకు గాను ఆయన గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించారు. ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఫారాలను సక్రమంగా నింపి, అవసరమైన ధ్రువపత్రాలను జతచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా చూస్తామని తెలిపారు.గ్రామస్తులు సైతం బి ఎల్ ఓ కు సహకరిస్తూ ఫారాలను స్వీకరించారు. సకాలంలో సర్వే ప్రక్రియ పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు బి ఎల్ ఓజాదవ్ ప్రకాష్ పేర్కొన్నారు.

# గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మహిళల భద్రత బాల్య వివాహాలు, సైబర్ నేరాలు,మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు,రోడ్డు ప్రమాదాలపై



పోలీస్ కలబృందం ఆధ్వర్యంలో పెంచికల్పేట్ కేజీబీవీ విద్యార్థులకు సంస్కృ తిక కార్యక్రమాల రూపంలో అవగాహన

**జూలై 5, సిర్పూర్ (టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి::** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో శనివారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజక వర్గంలోని పెంచికల్పేట్ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థిను లకు జిల్లా పోలీస్ కళాబృందం సభ్యులు రోహిత్, రామ్ చందర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, స్థానిక పోలీసులు రాజేష్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రధాన ఉపాధ్యాయు రాలు కవిత, సిబ్బందిలతో కలిసి సంస్కృతిక కార్యక్రమాల రూపంలో



గుడ్ టచ్ టచ్, బాల్య వివాహాల నిర్మూలన, మహిళా భద్రత, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, శాంతి భద్రత, మహిళ భద్రత పై అవగాహన నిర్వహించారు.అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏమైనా సమస్యలు ఎదురైనా హెల్ప్‌లైన్ నంబర్లు (1930, 100, 1098) లను వినియోగించుకొని నిర్భయంగా మాట్లాడి సమస్యలను తెలుపాలని సూచించారు.క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజ సేవా భావన పెంపొందించుకోవాలని సూచించారు.జిల్లా పోలీస్ కళాబృందం ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు,యువతలో సమాజహితం, చట్టం- శాంతి, భద్రత, జాగ్రత్తలు వంటి విషయాల్లో మరింత అవగాహన పెంచడమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు.

# పోడు వ్యవసాయం పేరుతో అటవీ భూములను ఆక్రమించడం వల్ల వన్యప్రాణులు ఆవాసాన్ని కోల్పోతున్నాయి

మానవు,వన్యప్రాణు ల,మధ్య సంఘర్షణను తగ్గించడానికై

కోల్పోయిన అటవీ భూములను తిరిగి స్వాధీనం చేసుకొని మొక్కలు పెంచుతున్నాం:

గతంలో పులి దాడిలో గాయపడ్డ రౌతు సురేష్ చేతుల మీదుగా మొక్కలు, నాటే కార్యక్రమం ప్రారంభించాం:

సిర్పూర్(టి)రేంజ్ పరిధిలోని దుబ్బాగుడా ప్లాంటేషన్ సందర్శించి:

పనిచేస్తున్న కూలీలకు రైన్ కోట్లు,గ్లౌసులు,పనిముట్లు అందజేసాం ఎఫ్.డి.ఓ, డా. అప్పయ్య:









**జులై 5, సిర్పూర్(టి) కాన్స్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూం ‾(టి) మండల ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని దుబ్బగూడ ప్లాంటేషన్ ను సందర్శించిన కాగజ్నగర్ ఫారెస్ట్ డివిజన్ అధికారి డా.అప్పయ్య ప్లాంటేషన్ లో పని చేస్తున్న కూలీలకు రైన్ కోట్లు,గ్లౌసులు, పనిముట్లు అందజేశారు. పులి దాడిలో గాయపడ్డ రైతు సురేష్ చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభిం చారు.అనంతరం ఎఫ్డిఓ అప్పయ్య మాట్లాడుతూ పోడు వ్యవసాయం పేరు తో అటవీ భూములను ఆక్రమించడం వల్ల వన్యప్రాణులు ఆవాసాన్ని కోల్పోతున్నాయని అన్నారు. మానవ వణ్య ప్రాణుల మధ్య సంఘర్షణ ను తగ్గించడానికి ఫారెస్ట్ కోల్పోయిన అటవీ భూములను తిరిగి స్వాధీనం చేసుకొని మొక్కలు పెంచుతున్నా మని అన్నారు. ఇటీవలి కాలంలో మనుషులకు వన్యప్రాణులకు మధ్య సంఘర్షణ పెరిగిపోతున్న దృష్ట్యా అటవీ శాఖ చర్యలు చేపడుతోందని కాఘజ్నగర్ ఫారెస్ట్ డివిజన్ అధికారి డా. అప్పయ్య తెలిపారు. జంతువుల ఆవాసాలను ధ్వంసం చేయడం వల్ల వన్యప్రాణులు ఆవాసాన్ని కోల్పోయి అటవీ ప్రాంతం నుండి బయటకు వస్తుండ డంతో,మానవ - వన్య ప్రాణుల మధ్య సంఘర్షణ ను తగ్గించడానికై, కోల్పో యిన అటవీ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని మొక్కల పెంపు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.ఆదివారం సిర్పూర్ రేంజ్ లోని దుబ్బగూడ ప్లాంటేషన్ ను సందర్శించిన ఎఫ్డివో, గతంలో అదే ప్రాంతంలో పులి దాడిలో గాయపడ్డ రౌతు సురేష్ చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు,అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలే లక్ష్యం: ఎండి అహ్మద్

రహమత్ నగర్‌లో ప్రత్యేక సర్ దరఖాస్తుల శిబిరం



**ఆసిఫాబాద్, జూలై 5 ప్రజా జ్యోతి :** అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నా మని ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి అహ్మద్ అన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆదేశాల మేరకు ఆదివారం రహమత్ నగర్‌లో ప్రత్యేక సర్ దరఖాస్తుల నమోదు కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుతో పాటు పట్టణంలోని పలు వార్డులకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సర్ దరఖా స్తులను పూర్తి చేసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దరఖాస్తుల ప్రక్రియను వైస్ చైర్మన్ ఎండి అహ్మద్ స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు సర్ దరఖాస్తులపై అవగాహన కల్పించడంతో పాటు వాటిని సులభంగా పూర్తి చేసుకునేలా ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం మరో వారం రోజుల పాటు ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసి అవసరమైన సహాయం అందిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వార్డు అధికారి మానుష, నాయకులు షాహిద్ హుస్సేన్, మోహన్ గౌడ్, అజీమ్, అబ్దుల్ గఫ్ఫార్‌తో పాటు వివిధ వార్డులకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## పులి మడుగు బ్రిడ్జి ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 5, (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం పులి మడుగు వద్ద 4.5 కోట్లతో నిర్మించిన నూతన వంతెనను రిబ్బన్ కట్ చేసి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొ జ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ నింఎ మ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చాలా తక్కువ సమయంలోనే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసిన కాంట్రాక్టర్ నీ ఎమ్మెల్యే అభినందించారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు, వంతెనల నిర్మాణాలు జరుగుతు న్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం, ఖానాపూర్ నియోజకవర్గం అబివృద్ధి చెందుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ స్తులు, తదితరులు పాల్గొన్నా రు.

# ఉపాధ్యాయులను విద్యా బోధనకు దూరం చేయరాదు

బోథ్, జూలై 5 (ప్రజా జ్యోతి)ఉపాధ్యాయులను విద్యా బోధనకు దూరం చేయరాదని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ లచ్చిరాం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులను ఎఫ్ ఆర్ ఎస్, ఆన్లైన్ పనులు, మీటింగులు, శిక్షణలు, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా, ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ తదితరాల పేరుతో ఉపాధ్యాయులను తరగతి గది బోధనకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అందించే అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి కూడా అందించాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం సరికాదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల మే నెల వేతనం నుండి 1.5 శాతం ఈహెచ్ఎస్ చందా వసూలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మార్గదర్శకాలు రూపొందించకపోవడం శోచనీయమన్నారు.జూలై 31 వ తేదీ నాటి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలన్నారు. 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు చేయాలని, మిగిలిపోయిన స్పౌజ్ బదిలీలు పూర్తి చేయాలని కోరారు. పి ఆర్ సి నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు పరచాలని, పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని, పాఠశాలల కుదింపు ఆలోచనను విరమించుకోవాలని, సి.పి.ఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను



పునరుద్ధరించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.బోథ్ గౌరవ అధ్యక్షులు అల్లి రఘుపతి ని రాష్ట్ర, జిల్లా, మండల శాఖల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అల్లి రఘుపతి సార్ గారి ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం, జిల్లా అధ్యక్షులు సాయిరి శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి జలంధర్ రెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు జాదవ్ బలిరాం, జిల్లా ఉపాధ్యక్షులు ప్రఫుల్చందర్ రెడ్డి, జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు సురేష్ వైద్య, బోథ్ మండల అధ్యక్షులు అప్పాల శ్రీనివాస్ రెడ్డి, బోథ్ మండల ప్రధాన కార్యదర్శి బైరి సతీష్ కుమార్, గుడిహత్నూర్ మండల అధ్యక్షులు పెంట చంద్ర మోహన్, నేరడిగొండ మండల అధ్యక్షులు రమణారెడ్డి, ఇచ్చోడ మండల అధ్యక్షులు భూమయ్య మరియు రాష్ట్ర కార్యదర్శి ఈద్గామ్ రాజేశ్వర్, జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నవ్యశ్రీ, సొనాల బాధ్యులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జగదాంబ దేవి ఆలయ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**యువత మత్తు పానీయాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి..**

నేరడిగొండ, జూలై 05 ( ప్రజాజ్యోతి)మండలంలోని చిన్నబుగ్గారం గ్రామంలో నూతనంగా రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీ జగదాంబ దేవి ఆలయ మండపాన్ని ఆదివారం బోథ్ శాసనస భ్యులు అనిల్ జాదవ్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభి చారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చిన్నబుగ్గారం గ్రామం ఎంతో చైతన్యవంతమైనదని కొనియాడారు. ఈ ప్రాంత రైతాంగ శ్రేయస్సు కోసం దాదాపు రూ. 50 కోట్ల వ్యయంతో చిన్నబుగ్గారం లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరలోనే ప్రారంభించి, శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు.

**యువత ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయాలి:**

నేటి యువత చదువుతో పాటు ఆధ్యాత్మికత వైపు కూడా దృష్టి సారించాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపునిచ్చారు. మత్తు



పానీయాలకు, చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని హితవు పలికారు. సన్మార్గంలో నడుస్తూ గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాల న్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉజ్వల చంపత్, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ఎమ్మెల్యే అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మారనున్న బాసర ఆలయ రూపురేఖలు

బాసర జూలై 5(ప్రజా జ్యోతి), ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తల్లి కొలువైన బాసర అమ్మవారి ఆలయ రూపురేఖలు మారనున్నాయి. బాసర ఆలయాన్ని భవ్య క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు దాత ముందు కు రావడంతో దాత సురపనేని సునంద్ పద్మప్రియ దంపతుల చేతుల మీదుగా భూమి పూజ చేసి పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు.

**రాష్ట్ర ప్రభుత్వ అంగీకారం దాత సంతోషం..**

గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన దాతకు సహకారం అందలేదు. ఈ సంవత్సరం దాతకు ఆలయ పున్ననిర్మాణంలో భాగస్వామ్యం కావడంతో సంతోషం వెలిబుచ్చారు. సుమారు 30 కోట్లకు పైగా అంచనా తో బాసర గర్భాలయం, మహంకాళి అమ్మవారి ఆలయం, శివాలయాల యం ను కృష్ణశిల తో నిర్మించనున్నారు. పుష్కరాల కంటే ముందే అమ్మవారి ప్రధాన



ఆలయంతో పాటు మహాకాళి శివాలయాన్ని పూర్తి చేయనున్నట్లు ఆలయ నిర్మాణ దాత సురపనేని సునంద్ అన్నారు.

## దేశాయ్ బీడీ కంపెనీ తరలిస్తే ఊరుకోం

**-ఏఐసిసి విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్.**



సోనాల, జూలై 05 ( ప్రజాజ్యోతి ):సోనాల మండల కేంద్రంలో దేశాయ్ బీడీ కంపెనీ ప్యాకర్స్ కు మద్దతు తెలియజేస్తూ ఏఐసీసీ రాష్ట్ర విచార్ విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ మాట్లాడు తూ గత 40 సంవత్సరాలుగా ఎంతోమంది కార్మికులకు, ప్యాకర్స్ కు, టేకేదర్ ఉపాధినిస్తున్న దేశాయి బ్రదర్స్ బీడీ కంపెనీ సోనాల నుండి ఇతర ప్రాంతానికి తరలించడం మానుకోవాలని కార్మికులకు, ప్యాకర్స్ కి తీవ్ర నష్టం జరుగుతుందని, చాలామంది ఉపాధి కోల్పోతారని, ఎట్టి పరిస్థితుల్లో మరో ప్రాంతానికి తరలించడానికి వీల్లేదని అన్నారు. అవసరమైతే కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ గారికి సంప్రదించి కంపెనీపై చర్యలు తీసుకునే విధంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శులు లోలపు. పోశెట్టి చౌహాన్ హరి సింగ్, సోనాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్, కోట(కే ) సర్పంచ్ పూజ సంగ్రామ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మునేశ్వర్ సోమన్న, ఆత్మ డైరెక్టర్ ముండే శ్రీధర్, సీనియర్ నాయకులు బాశెట్టి సుదర్శన్, భీంరావు పాటిల్, చెట్లపెల్లి సుధీర్ కుమార్ ,శ్రీనివాస్ జ్ఞానేశ్వర్ కార్మికులు, ప్యాకర్స్ పాల్గొన్నారు.

## రూ. 1.75 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన - ఆడే గజేందర్



నేరడిగొండ, జూలై 05 (ప్రజాజ్యోతి): బోథ్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని ఆ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్ పేర్కొన్నారు. ఆపదలో ఉండి వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు తక్షణ ఆర్థిక భరోసా కల్పించడంలో ప్రభుత్వం ముందుంటుందని ఆయన తెలిపారు. ఆదివారం నేరడిగొండ మండల కేంద్రంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో బోథ్ పట్టణానికి చెందిన కదం అనిల్ అనే నిరుపేదే లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 1,75,000 (లక్షా డెబ్బై ఐదు వేల రూపాయలు) విలువైన చెక్కును ఆడే గజేందర్ స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ చేస్తే ఆదుకోవడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని నియోజకవర్గ ప్రజలకు ధీమా ఇచ్చారు. సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఒక వరంలా మారిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ కార్యక్రమాలను మరింత వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. తమ కుటుంబానికి ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందేలా కృషి చేసినందుకు లబ్ధిదారుడు కదం అనిల్ కుటుంబ సభ్యులు ఆడే గజేందర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుమారి పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేష్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, ముఖ్య నాయకులు అనుపట్ల సంజీవ్, మురళి గౌడ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**సోనాల జూలై 5 (ప్రజా జ్యోతి)** సోనాల మండలం లోని గుట్టపక్క గ్రామానికి చెందిన పవర్ జవార్ సింగ్ జాతీయ రహదారి 44 పై గత వారంలో రోడ్డు ప్రమాదంలో సజీవ దహనం కావడం జరిగింది. విషయం తెలుసుకున్న ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని, వారి పిల్లల భవిష్యత్తు కోసం విద్య పరమైన సహాయం అందిస్తామని అన్నారు, వారి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి చౌహాన్ హరి సింగ్ సోనాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్, గుటపక్క తండ గ్రామ సర్పంచ్ బల్వీర్ సింగ్, కోట కే సర్పంచ్ పూజ సంగ్రామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సోమన్న, భీంరావు పాటిల్, బాశెట్టి సుదర్శన్, ఆత్మ డైరెక్టర్ ముండే శ్రీధర్, శ్రీనివాస్, జ్ఞానేశ్వర్,

## మునిపెల్లిలో అంతర్గత రోడ్ల పరిశుభ్రత



**లక్ష్మణ చాంద, జూలై 5 (ప్రజా జ్యోతి);** మండలంలోని మునిపెల్లి గ్రామంలో అంతర్గత రోడ్లను ఆదివారం రోజున పరిశుభ్రం చేశారు. వర్షా కాలం సీజన్ ప్రారంభమైన దృష్ట్యా రోడ్లన్నీ తడిసి బురదమయ మయ్యాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ప్రజల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ మరియు విడిసి ఆధ్వర్యంలో రోడ్లపై మొరం వేయించి చదును చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేడిపెల్లి సునీత, ఉప సర్పంచ్ నూతికాడి రంజిత్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేడిపెల్లి గంగాధర్, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ గురాల లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆత్మీయ మిత్రుడికి సన్మానం

**– మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్**



**సోనాల, జులై 05 ( ప్రజా జ్యోతి ):** సోనాల కు చెందిన రామగిరి దామోదర్ అనే ఉపాధ్యాయ ఆత్మీయ మిత్రుడు ఇటీవల పదవీ విరమణ పొందారు. ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి ఆత్మీయ మిత్రుడిని ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ అనంతరం తన జీవితాన్ని ఆనందంగా గడపాలని, సమయం ఉన్నప్పుడు సోనాల జిల్లా పరిషత్ పాఠశాలలోని మన గ్రామ విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సమయం ఉన్నపుడల్లా విద్యార్థులకు సహకారం అందిస్తామన్నారు. సర్పంచ్ యాళ్ల బిందుజ సుదీర్ రెడ్డి, ఉప సర్పంచ్ తుల శ్రీకాంత్, నాయకులు అభిలాష్, వార్డ్ మెంబర్ తుల హరీష్, వార్డ్ మెంబర్ మృణాల్ గౌడ్, గాజుల సుగుణాకర్, బద్దం శ్రీనివాస్, సామాజిక కార్యకర్త రామగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ లో చిల్డ్రన్స్ హా స్పిటల్‌ను ప్రారంభించిన ఎం పీ గోడం నగేష్

**పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి**




**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 5 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలోని భుక్తాపూర్ పటేల్ మార్గ్‌లో నూ తనంగా ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మీ నరసింహ చిల్డ్రన్ హాస్పిటల్' ప్రారంభోత్సవ కార్యక్ర మంఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆది లాబాద్ ఎంపీ గోడం నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, సామాజిక కార్యకర్త ముదుపు మౌనిష్ రెడ్డిలు ముఖ్యఅతి థులుగా హాజరై ఆసుపత్రిని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎంపీ గోడం నగేష్ , ఏఎంసీ చైర్మన్ బోరం చు శ్రీకాంత్ రెడ్డిలను ఆసుపత్రి నిర్వాహకులు, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. నవీన్ రెడ్డి, హాస్పిటల్ బృందం శాలువాతో ఘనంగా సన్మా నించారు. పిల్లలకు అత్యుత్త మ వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి యాజమాన్యా నికి శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, ఏఎంసీ సభ్యులు నవీన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, నాయకులు రేండ్ల రాజన్న, మోసిన్, ఆలిమ్, సుభా ష్, కమర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి మందలించినందుకు కూ తురు (యువతి) పురుగుల మందుతాగి ఆత్మహత్య



**సిరికొండ, జూలై 5, (ప్రజా జ్యోతి)** తల్లి మందలించినందుకు తీవ్ర మనస్థాపానికి గురై ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఒకటి సిరికొండ మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సిరికొండ మండలంలోని వాయిపేట్ గ్రామానికి చెందిన పేందుర్ శోబబాయి భర్త భగవంత్ రావ్‌లకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుర్లు. శోబబాయి భర్త గత 4 సంవత్సరాల క్రితం చనిపోవడంతో కుటుంబ భా ధ్యతలు మొత్తం తన భార్య అయిన శోబ పై పడింది. గత ఏడాది పెద్ద కూతురి పెళ్లి చేయడంతో అప్పుల బారీన ప డ్డారు. దాంతో శోబ తన చిన్న కూతురు పేందుర్ మంజుల తండ్రి భగవంత్ రావు (17) వాయిపేట్ గ్రామం పని చే యలేక పోతే మనం బతుక లెం అని మందలించడం తో గత 3 న సాయంత్రం 5. 00 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయం లో పురుగుల మం దు తాగి ఆత్మహత్యా య త్నానికి పాల్పడగా ఆమెను వెంటనే ఆదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్ తరలించారు. చికి త్స పొందుతూ ఆదివారం (5న) ఉదయం 10.40 గంట లకు మరణించినట్లు తెలిపా రు. ఈ విషయం సిరికొండ పో లీస్ స్టేషన్ లో ఎస్ ఐ కి ఫి ర్యాదు చేయగా సిరికొండ ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అడ్వకేట్ ఎట్టం రాములు ని సన్మానించిన ఎంపీ జీ. నగేష్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 5 (ప్రజా జ్యోతి)** అడ్వకేట్ వృత్తిలో కార్పొరేట్‌లా ఎల్.ఎల్.ఎం. (పీజీ) పట్టా సాధించిన బజార్ హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు, న్యాయవాది ఎట్టం రాములు యాదవ్‌ని అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ఆదివారం ఆదిలాబాద్‌లో శాలు వాతో ఘనంగా సన్మానించారు. పీజీలా పట్టా పొందిన అనంతరం ఎంపీని మర్యాద పూర్వకంగా కలిశారు. రాములు కృషి, పట్టుదల, న్యాయ విద్యపై ఉన్న అంకితభావాన్ని ఎంపీ ప్రశంసించారు.

## నార్కోటిక్ జాగిలం "రోమా" సహా యంతో గంజాయి స్వాధీనం

**ఆదిలాబాద్ పట్టణంలో 39 గ్రాముల గంజాయి పట్టివేత**

**నిందితుడు గోడెం ఆకాశ్ పై కేసు నమోదు**

**మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లా పోలీసుల ప్రత్యేక చర్యలు నిరంతరం కొన సాగుతాయి**





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 5 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా, గంజాయి రహిత జిల్లాగా నిర్మిం చేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలోని రామ్‌నగర్ ప్రాంతంలో సిసిఎస్ బృందం, నార్కోటిక్ జాగిలం "రోమా" సహాయంతో అనుమా నాస్పద ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా జాగిలం రోమా వాసన ద్వారా అనుమానాస్పద ప్రదే శాన్ని గుర్తించగా, నిందితుడు గోడెం ఆకాష్ ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 13 ప్యాకెట్లలో సుమారు 39 గ్రాముల గంజాయి లభ్యమవ డంతో వాటిని స్వాధీనం చేసుకుని నిందితుడిపై గంజాయి కే సు నమోదు నమోదు చేశారు. యువత మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయం, రవాణా, నిల్వ, వినియోగం వంటి చట్టవిరుద్ధ కా ర్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు కొనసాగు తాయని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో మాదక ద్రవ్యాలకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపా లు గమనించిన వెంటనే డయల్–100 లేదా 8712659 973 నంబర్‌కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ ఇన్స్పె క్టర్ చంద్రశేఖర్, మావల ఎస్సై రాజశేఖర్ రెడ్డి, నార్కోటిక్ జా గిలం హ్యాండ్లర్ రమేష్, పోలీ సు సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనలను అతిక్రమించి జగ్జీవన్ చౌక్ వద్ద ఫ్లెక్సీలు

**ఏర్పాటు చేసిన నలుగురిపై కేసు నమోదు వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీ ల్ కుమార్**

**రోడ్డు విజిబిలిటీకి ఆటంకం కలిగించి ప్రమాదాలకు కారణ మైతే కఠిన చర్యలు తప్పవు**

**నిబంధనలను అతిక్రమించిన వారితో పాటు ఫ్లెక్సీలు ప్రింట్ చేసిన నిర్వాహకులపైనా కేసు**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 5 (ప్రజా జ్యోతి)** ప్రజల భద్రతను దృష్టిలో ఉం చుకుని జిల్లా పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖ జారీ చేసిన నిబంధనలను అతిక్రమించి ఆదిలాబాద్ పట్టణంలోని జగ్జీవన్ రామ్ చౌక్ ప్రధాన కూడ వద్ద అనుమతులు లేకుం డా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై కేసులు నమోదు చేసి నట్లు ఆదిలాబాద్ వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్ తెలిపారు. మున్సిపల్ శాఖ ఏర్పాటుచేసిన బోర్డును నిబంధనలను ఉల్లంఘిస్తూ జగ్జీవన్ చౌక్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన రోహిత్ షిండే, మహంకాళి అజయ్, యానం నర్సింగరావు, ఫిరంగి మల్లేష్‌ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే ఈ ఫ్లెక్సీలను తయారు చేసి ఏర్పాటు చేసిన వాస విఫ్లెక్సీ, సునీల్ ఫ్లెక్సీ, ఎస్ ఆర్‌డీ ఫ్లెక్సీ నిర్వాహకులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుని కేసును నమోదు చేసినట్లు వెల్లడించారు. పట్టణంలోని ఇ లాంటి రద్దీ కూడళ్లలో నిబంధ నలను అతిక్రమించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల రోడ్డు విజిబిలిటీ తగ్గి ట్రాఫిక్ సంకే తాలు స్పష్టంగా కనిపించక ప్ర




మాదాలకు ఆస్కారం ఏర్పడు తుందని సీఐ తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతకు భంగం కలిగించే ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబో మని, నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**రైతు భరోసా నిధుల విడుదల పట్ల పాలాభిషేకం**

**ఖానాపూర్ జూలై 5 (ప్రజా జ్యోతి)** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం---రైతు భరోసా నిధుల జమ సందర్భంగా ఖానాపూర్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం స్థానిక తెలంగాణ చౌక్ లోపాలాభిషేకంచేశారు రైతే రాజు రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని రైతుని రాజు చేయడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు నమ్మిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఐదు ఎకరాలలోపు ఉన్న ప్రతి రైతు ఖాతాలో భరోసా నిధులు జమ చేసినందుకు మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కి ఖానాపూర్ లో మండల అధ్యక్షుడు జంగిలి శంకర్ పట్టణ అధ్యక్షులు గొర్రె గంగాధర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా



నెరవేరుస్తూ రైతన్నల గుండెల్లో నమ్మకాన్ని నింపిన ఏకైక నాయకుడు రేవంత్ రెడ్డి నేరుగా ఖాతాల్లోకి నిధులు ఏ ఒక్క రైతుకు ఇబ్బంది లేకుండా నేరుగా ఐదు ఎకరాలలోపు ఉన్న చిన్న సన్న కారు రైతుల ఖాతాల్లోకి భరోసానిధులు జమ చేసి ఈ సాగుకు ముందే పెట్టుబడి సాయం అందించిన ఘనత ఈ ప్రభుత్వానిది అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ

**జిల్లాలో 1.81 లక్షల మందికిపైగా రైతులకు రూ.222.42 కోట్ల పెట్టుబడి సాయం**

**అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందేలా ప్రత్యేక చర్యలు**

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రావెల్లడి**

**ఖానాపూర్ జూలై 5 (ప్రజా జ్యోతి )**వానాకాలం--2026 సీజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద నిర్మల్ జిల్లాలో అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని నేరుగా జమ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జూలై 4వ తేదీ నాటికి జిల్లాలో 1,81,379 మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.222.42 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. సాగు ప్రారంభ దశలోనే రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, సకాలంలో వ్యవసాయ పనులు చేపట్టేందుకు అవసరమైన ఆర్థిక చేయూత అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నిధుల విడుదల కొనసాగుతోందని పేర్కొన్నారు.ముధోల్ నియోజక వర్గంలో 85,468 మంది రైతులకు రూ.118.34 కోట్లు, ఖానాపూర్ నియోజకవర్గంలో 62,632 మంది రైతులకు రూ.75.31 కోట్లు, నిర్మల్ నియోజకవర్గంలో 63,752 మంది రైతులకు రూ.69.37



కోట్లు వారి ఖాతాల్లో జమ అయినట్లు ఆయన వెల్లడించారు.అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు రైతు భరోసా పెట్టుబడి సాయం అందేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక పర్యవేక్షణతో చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధుల జమ ప్రక్రియను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, సాంకేతిక లేదా పరిపాలనా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## సోనాల గ్రామ పంచాయతీ లో పకడ్బందీగా ఎస్ ఐ ఆర్ కార్యక్రమం

**-బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుడాల అనీష్ కుమార్**



**సోనాల, జూలై 05 (ప్రజా జ్యోతి):** సోనాల గ్రామ పంచాయతీ లో ఇవాళ ఎస్ ఐ ఆర్ అధికారులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ లు మరియు కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏగుడాల అనీష్ మరి యు అధికారులు,గ్రామ యువకులు అందరూ కూడా గ్రామంలోని ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు నింపడం లో సహాయ సహకారాలు అందిస్తూ ప్రతి ఓటరును చైతన్య పరిచారు .మరియు ప్రజాస్వామ్యం లో తమ ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ ప్రజల సందేహాలను నివృత్తి చేశారు.గ్రామం లో ఏ ఒక్కరికి కూడా సందేహాలున్నా తమరిని సంప్రదించాలని ఎన్యూమరేషన్ ఫారం నింపేటపుడు క్షుణ్ణంగా పరిశీలించి ఏదైనా విషయం తెలియకపోతే తెలుసుకొని నింపాలి అని అధికారులు తెలియచేసారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మల్లేష్ గారు మాట్లాడుతూ సెలవు రోజు కూడా సిబ్బందిని కేటాయించి ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిటి ప్రేమ్ నివాస్, ఆర్ ఐ. సునీత ,జీపీఓ యాస్మిన్,రాము,బీఎల్ఓ లు,కృష్ణవేణి, సాయి అశోక్, మరియు గ్రామ యువకులు, తదితరులు ఉన్నారు

## జాతీయ రహదారిపై అక్రమ పార్కింగ్‌కు పాల్పడిన ముగ్గు రిపై కేసు

**హైవేపై వాహనాలు నిలిపి ట్రా ఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు**

**ఇచ్చోడ సీఐ సీహెచ్ రమేష్**

**రోడ్డు భద్రతకు భంగం కలిగిం చిన వీరిపై సు మోటో కేసు న మోదు**




**ఇచ్చోడ, జూలై 5, (ప్రజా జ్యోతి)** జాతీయ రహదారిపై అక్రమ పార్కింగ్ పాల్పడిన ముగ్గురి పై కేసు నమోదు చేసినట్లు ఇచ్చోడ సిఐ సిహెచ్ రమేష్ తెలిపారు. గత 4వ తేదీ ఉద యం సుమారు 9 గంటల సమ యంలో హైవే పెట్రోలింగ్ సి బ్బంది జాతీయ రహదారిపై విధులు నిర్వహిస్తుండగా, గుడిహత్నూర్ మండలం సీతా గొంది గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ, రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే విధంగా వ్యవహరిస్తున్న ముగ్గు రిపై సుమోటో కేసు నమోదు చేసినట్లు ఇచ్చోడ సీఐ సీహెచ్ రమేష్ తెలిపారు. అరెస్టు చేసిన వారిలోవిజయ్ పాటిల్ (తండ్రి: రాంజీ) -- టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు, సర్వే సు మిత్ (తండ్రి: ఆనందరావు) శ్యామ్ మొబైల్ టిఫిన్స్ నిర్వా హకుడు, సర్వే విలాస్ (తండ్రి: మల్లేష్) -- జై శ్రీరామ్ టిఫిన్ సెంటర్ నిర్వాహకులు ఉన్నా రని తెలిపారు. వ్యాపార అవ సరాల పేరుతో జాతీయ రహ దారిపై వాహనాలను నిలిపి ఇతర వాహనదారులకు ఇ బ్బందులు కలిగించడం, ట్రాఫిక్‌కు ఆటంకం కల్పించడం, ప్ర మాదాలకు దారి తీసేలా వ్యవ హరించడం చట్టరీత్యా నేరమని సీఐ పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా రహదారులపై అక్రమ పార్కింగ్ చేసే వారిపై ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగు తాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ ఎస్సై ఎల్. శ్రీకాంత్, హైవే పె ట్రోలింగ్ సిబ్బంది, పోలీసు సి బ్బంది పాల్గొన్నారు.

## ఆరు ఎకరాల వరకు 'భరోసా'

**కరీంనగర్ :** ప్రభుత్వం ప్రకటించిన విధంగానే ఐదు రోజులుగా రైతుభరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమచేస్తున్నది. జూన్ 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సీజన్‌లో రైతులకు సహాయాన్ని అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలిరోజు రెండెకరాల వరకు భూమి ఉన్న రైతులకు నిధులు జమచేయడం ప్రారంభించారు. ఆ తర్వాత వరుసగా సెలవు రోజుల్లో మినహా ఒక్కొక్క ఎకరం పెంచుతూ ప్రస్తుతం ఆరు ఎకరాల భూమి ఉన్న వారికి రైతు భరోసా సాయం వారి ఖాతాల్లో జమచేశారు. జిల్లాకు చెందిన 1,87,354 మంది రైతులకు 179 కోట్ల 73 లక్షల 46,877 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశారు. ఎకరానికి ఆరు వేల రూపాయల చొప్పున ఈ సాయాన్ని అందిస్తున్నారు.

**జిల్లాలో 2,15,433 మంది రైతులు**

జిల్లాలో 2,15,433 మంది రైతులు ఉండగా వీరికి ఉన్న భూమికి గాను ఎకరానికి ఆరువేల చొప్పున 213.75 కోట్ల రూపాయలు అవసరమవుతాయని భావించారు. వారు సమర్పించిన పట్టాదారు పాసుపుస్తకాలు, బ్యాంకు అకౌంట్ అనుసంధానం వివరాల మేరకు 2 లక్షల 90 మంది రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో వ్యవసాయ విస్తరణ అధికారులు అప్‌డేట్ చేశారు. వీరిలో 1,92,922 మందికి 207.11 కోట్ల రూపాయలు ట్రెజరీకి పంపించారు.

- ఇప్పటి వరకు జిల్లాలోని చొప్పదండి మండలానికి చెందిన 13,030 మంది రైతులకు 12.67 కోట్లు, గంగాధరకు చెందిన 14,192 మందికి 14.24 కోట్లు, రామడుగుకు చెందిన 13,595 మందికి 12.53 కోట్లు బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి.
- చిగురుమామిడికి చెందిన 12,583 మందికి 13.97 కోట్లు, సైదాపూర్‌కు చెందిన 13,771 మందికి 14.28 కోట్లు, ఇల్లందకుంటకు చెందిన 10,565 మందికి 10.19 కోట్లు, హుజూరాబాద్‌కు చెందిన 13,564 మందికి 12.29 కోట్లు అందించారు.
- జమ్మికుంటకు చెందిన 12,320 మందికి 11.68 కోట్లు, వీణవంకకు చెందిన 14,321 మందికి 14.15 కోట్ల సహాయం అందింది.
- కరీంనగర్ అర్బన్ మండలానికి చెందిన 11 మంది రైతులకు 1,16,173, కరీంనగర్ రూరల్ మండలానికి చెందిన 10,920 మందికి 8.42 కోట్లు, కొత్తపల్లి మండలానికి చెందిన 7,139 మందికి 5.31 కోట్లు అందించారు.

గన్నేరువరం మండలానికి చెందిన 6,771 మందికి 7.84 కోట్లు, మానకొండూర్‌కు చెందిన 19,759 మందికి 18.64 కోట్లు, శంకరపట్నం మండలానికి చెందిన 13,362 మందికి 12.73 కోట్లు, తిమ్మాపూర్ మండలానికి చెందిన 11,451 మంది రైతులకు 10.70 కోట్ల రైతుభరోసా సాయం అందింది. మిగతా రైతులకు వచ్చే మూడు రోజుల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తారు.

## ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకోవాలి

**గంభీరావుపేట :** ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ జన్మదినంతో పాటు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈనెల 7న ఘనంగా జరుపుకోవాలని ఎంఎస్‌పీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కాన పురం లక్ష్మణ్ పిలుపునిచ్చారు. గంభీరావుపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పీఎస్ పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కానపురం లక్ష్మణ్ మాట్లాడుతూ గో టూ విలేజ్ 40రోజుల కార్యక్రమంలో విద్య ప్రాము ఖ్యత ప్రధాన అంశంగా తీసుకోనున్నట్లు తెలిపారు. మాదిగ జాతిలో ఉన్న నిరక్ష రాస్యత శాతాన్ని తగ్గించి అందరూ చదువుకొని వర్గీకరణ ఫలాలను అందుకోవా లన్నారు. మంద కృష్ణమాదిగ ఇచ్చిన పిలుపును అనుసరించి ప్రతి గ్రామంలో వివిధ కుల సంఘాల నాయకులను, ప్రజాప్రతినిధులను, ముఖ్యంగా వికలాంగు లను ఆహ్వానించి అందరి సమక్షంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టా లన్నారు. దాదాపు 32 ఏళ్ళు నుంచి ఒక్క మాదిగ జాతికే కాకుండా తన పోరా టాన్ని సమాజంలో జరిగిన ప్రతి ఉద్యమానికి విస్తరించి సబ్బండ వర్గాల ప్రజ లకు దామాషా ప్రకారం అన్ని రంగాల్లో సామాజిక న్యాయం దక్కాలని చెప్పిన ఉద్యమ నాయకుడు మంద కృష్ణ మాదిగనే అన్నారు. ఈ కార్యక్రమంలో మంద ల ఎంఆర్‌పీఎస్ మాజీ అధ్యక్షుడు బరుకుటం తిరుపతి, మాజీ ప్రధాన కార్యద ర్శి శనిగరపు నరేష్‌వర్మ, మాజీ ఉపాధ్యక్షులు ఇరిగి సందీప్, నాయకులు కత్తుల పెద్ద బాబు, గుండెల్లి బాలరాజు, పంగ బాలకృష్ణ, ఇరిగి పర్శరాములు, శనిగ రపు శ్రీనివాస్, శనిగరపు చంద్రం, ఇరిగి బాబు, ఇరిగి దేవరాజు, శనిగరపు వెంక టేష్, బండమీది సతీష్, నర్మాల దేవరాజు తదితరులు ఉన్నారు.

## కార్మికులు, ఆసాములకు కూలి పెంచాలని ధర్నా

**సిరిసిల్ల :** సిరిసిల్లలో కాటన్ వస్త్రా లకు యజమానులు కూలీ పెంచాలంటూ సోమవారం చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనం ఎదుట కార్మికులు, ఆసాములతో ధర్నా చేస్తా మని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ తెలిపారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని అమృత్ లాల్ శుక్లా కార్మిక భవనంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ కాటన్ వస్త్రానికి కూలీ అగ్రిమెంట్ ముగిసిపోయి చాలా కాలం అవుతోందన్నారు. కూలీ పెంచాలని యజమానులకు నోటీ సులు అందించిన కూలీ పెంచడానికి ముందుకు రావడం లేదన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో కార్మికులకు ఇస్తున్న కూలీ సరి పోక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాటన్ వస్త్రాలను తయారు చేసే కార్మికులకు రోజుకు రూ. 300 వేతనం కూడా రావడం లేదన్నారు. నమ్ముకున్న వృత్తిలో పనిచేస్తే కుటుంబంపోషించుకోలేక ఇతర వృత్తికి వెళ్లలేక నేత కుటుంబాలు తీవ్ర మనోవేదనకు గురైతున్నాయన్నారు. యాజమానులు కార్మికుల కష్టాలను గుర్తించి ప్రస్తుతం పెరిగిన ధరల కు అనుగుణంగా కూలీ పెంచాలని కోరారు. సోమవారం కాటన్ కార్మి కులు, ఆసాములు బీవైనగర్‌లోని సీఐటీయూ కార్యాలయానికి ఉద యం 9 గంటల వరకు చేరుకుంటే ర్యాలీగా చేనేత వస్త్ర వ్యాపార సంఘభవనం కు వెళ్లి ధర్నాను చేయడం జరుగుతుందన్నారు. అందరు సకాలంలో వచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

## వనజారెడ్డి.. యోగాలో మేటి

**- వరల్డ్ యోగాసన చాంపియన్‌షిప్‌లో ప్రతిభ**

**- ట్విస్టింగ్ యోగాసనంలో బంగారు పతకం**

**మహబూబ్‌నగర్ :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన వనజారెడ్డి అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్‌పటేల్ పోలీసు అకాడమీలో ఏఎస్ఐ క్యాడర్‌లో ఉన్న వనజా అప్ప అకాడమీలో యోగా ట్రైనర్‌గా శిక్షణ ఇస్తున్నారు. ఇటు పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూనే యోగా.. మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో రాణిస్తున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. వనజారెడ్డి 2012లో గచ్చిబౌలిలో జరిగిన రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో అథ్లెటిక్స్‌లో రజత పతకం, 2014లో విశాఖపట్నంలో జరిగిన పోలీస్ మీట్‌లో 10 కిలో మీటర్ల నడకలో బంగారు పతకం పొందింది. అదే ఏడాది ఆదిలాబాద్(బాసర)లో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో రజతం, 2016లో కర్ణాటకలో జరిగిన జాతీయ స్థాయి యోగాలో బంగారు పతకం సొంతం చేసుకున్నారు. వైజాగ్‌లో జరిగిన పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో యోగాలో రజతం సాధించింది. 2017 జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో జరిగిన ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్ యోగా విభాగంలో బంగారు పతకం సాధించింది. 2018 పంజాబ్ రాష్ట్ర పటియాలో జరిగిన జాతీయస్థాయి యోగా పోటీల్లో రజతం పతకం అందుకున్నారు. 2018లో పోలీస్ సేవ పతకాన్ని అందుకున్నారు. అదే విధంగా 2019లో పలుసార్లు యోగా పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటింది. 2023లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తాడేపల్లిగూడెంలో జరిగిన పోటీల్లో సత్తాచాటింది. గోవాలో జరిగిన ఆరో నేషనల్ మాస్టర్స్ గేమ్స్‌లో పాల్గొని స్వర్ణ పతకం సాధించింది. గచ్చిబౌలీ స్టేడియంలో పాన్ ఇండియా మాస్టర్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఫెడరేషన్ కప్ నేషనల్ మాస్టర్స్ క్రీడల్లో లాంగ్‌జంప్, హైజంప్, 800 మీటర్ల పరుగులో మూడు పతకాలు సాధించారు.

## పోరాటాలతోనే పెండింగ్ ప్రాజెక్టులకు మోక్షం

గద్వాల : పాలకుల నిర్లక్ష్యం వల్ల ఏళ్ల తరబడిగా ముందుకు సాగని ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండిం గ్ ప్రాజెక్టులకు పోరాటాలతోనే మోక్షం లభిస్తుం దని పెండింగ్ ప్రాజెక్టుల సాధన పోరాట జేఏసీ కో ఆర్డినేటర్, న్యాయవాది మధుసూదన్ బాబు అన్నారు. ఇందుకోసం ఈనెల 19వ తేదీన మహ బూబ్‌నగర్ న్యూటౌన్‌లోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విస్తృత రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. రౌండ్ టేబుల్ సమావేశం బ్రోచర్లను ఆదివారం పట్టణంలోని టీజేఏస్ కార్యాలయంలో విడుదల చేశారు.

## 34 సంవత్సరాల పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**ఖానాపూర్ జూలై 5 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ జూనియర్ కళాశా లలో 1991 -92 పదవ తరగతికి చెందిన విద్యార్థులు మూడు దశాబ్దాల పైబడి 34 సంవత్సరాల అనంతరం ఒక చోట చేరి అపూర్వ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా చదువుకున్న రోజుల్లోని తీపి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఒకరి కొకరు ఆనందాన్ని పంచుకున్నారు విద్యా నేర్పిన గురువులను ఘ నంగా సన్మానించారు 34 సంవత్సరాలు స్థిరపడిన విద్యార్థులంతా ఒక చోట వివిధ హోదాల్లో కనిపించడం కొంతమంది విద్యార్థులు మధ్యతరగతి కుటుంబాల్లోని మగ్గడం పట్ల సానుభూతిని వెళ్లి బుచ్చుతో ఒక గ్రూపుగా చేరి శుభ, అశుభ కార్యక్రమాలకు చేదో డువాదాడుగా కలుసుకోవాలని చర్చించుకున్నారు ఈ కార్యక్రమా ల్లో పూర్వ విద్యార్థులు కావలి సంతోష్ మాజిద్ జంగిల్ శంకర్ భీమ్రావు అరవింద్ ఆర్ వి చలం మధుకర్ రెడ్డి తుమ్మనపల్లి లక్ష్మణ్ మార్పుకోల తిరుపతి పన్నెల జనార్ధన్ ఎన్నార్, సరళ, మెస్రం పద్మ లతోపాటు అలనాటి గురువులు దేవన్న,కుమార్ సుధాకర్ తో పాటు 1991 92 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## హిందువు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘంటసాల గంగాధర్ సంతాప సభ




**ఖానాపూర్ జూలై 5 (ప్రజా జ్యోతి** ఖానాపూర్ ,హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యములో కీశే :సామల గంగాధర్ సంతాప సభ ఏర్పాటు చేసి శ్రద్ధాంజలి ఘటించారు ప్రతి హిందూ ధార్మిక కార్యక్రమాలల్లో అందరికంటే ముందుండి,మన అందరికి చేదోడుగా వుంటూ మనందరి పెద్దన్న, ఆప్తులు మన ఘంటశాల(సామల) గంగాధర్ మరణం తీరని లోటని హిందూ ఉత్సవ సంత అధ్యక్షులు మంత్రరాజ్యం సురేషఅన్నారు ప్రతి దేవాలయానికి ,హిందూ కార్యక్రమాలకి చేసిన సేవలు అందించి చిరస్మరణీయుడుగా మిగిలారని అన్నారు గంగాధర్ చిత్రపటానికి పూలతో శ్రద్ధాంజలి ఘటించి వారి ఆత్మ శాంతికై 2 నిమిషములు మౌనం పాటించారు కార్యక్రమములోహిందూ ఉత్సవ సమితి ఖానాపూర్ అధ్యక్షుడు మంత్ర రాజ్యం సురేష్ , ప్రధానకార్యదర్శి శెట్టి శ్యామ్ మోహన్ రావు, కోశాధికారి కరిపే అంకం మహేం దర్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు జోగురాజేశ్వర్ ,ఆకుల శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు గొరికర్ రాజు, బిసి రమేష్ ,శ్రీనివాస కృష్ణ స్వామి ,సింగు లక్ష్మణ్, పడాల రాజశేఖర్, తోట హనుమంతు ,ఎడ్ల రాజేశ్వర్ ,సింగు ప్రవీణ్ ,సందుపట్ల శ్రావణ్,బత్తుల నారాయణ ,రాజేశ్వర్ గౌడ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.